RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

11-02-2026
బుధవారం, హైదరాబాద్

సంపుటి: 03 I సంచిక: 316
పేజీలు: 04 I వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



రేవంత్ రెడ్డికి జైలు శిక్ష తప్పదు..! 2

## ఏఐ కంటెంట్‌కు ఇక లేబుల్ కంచె

### కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం!

ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దానివల్ల పెరుగుతున్న తప్పుడు సమాచారం పై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఏఐ ద్వారా సృష్టించే ప్రతి ఫోటో, వీడియో లేదా ఆడియో కంటెంట్‌కు 'లేబులింగ్' తప్పనిసరి చేస్తూ మంగళవారం కేంద్ర సమాచార సాంకేతిక శాఖ కీలక నోటిఫికేషన్ జారీ చేసింది.

- ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టేలా కొత్త నిబంధనలు
- ఏఐ వీడియోలు, ఫోటోలపై గుర్తింపు ముద్ర తప్పనిసరి
- కంటెంట్‌ను గుర్తించేందుకు ప్రత్యేక టూల్స్ విడుదల
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

2






## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు
- 1302 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1926 సమస్యాత్మకమైనవిగా గుర్తించాం
- అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశాం
- డిజిపి బి. శివధర్ రెడ్డి

**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. మిగతా2లో...

## ప్రభుత్వ పాలనలో అవినీతి పెరిగింది

- అవినీతి అధికారులపై పంపిన నివేదికలపై ఇంతవరకు చర్యలు లేవు
- ఏసీబీ, విజిలెన్స్ కేసులు తొందరగా పరిష్కారమయ్యేటట్లు చూడాలి
- అవినీతి అధికారులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి
- సీఎంకు ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంచలన లేఖ




2

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు రంగం సిద్ధం చేస్తున్నాయి . ఈ నేపథ్యంలో స్పీకర్‌ను పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చింది.

# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం



- లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసు ఇచ్చిన కాంగ్రెస్
- సంతకాలు చేసిన 120మంది ఎంపీలు
- విపక్ష నేతలు మాట్లాడటానికి అనుమతించడం లేదు
- ఎనిమిది మంది విపక్ష ఎంపీలను ఏకపక్షంగా సస్పెండ్ చేశారు
- కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్

**ఢిల్లీ, దీక్షప్రభ:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు రంగం సిద్ధం చేస్తున్నాయి . ఈ నేపథ్యంలో స్పీకర్‌ను పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చింది.''రాజ్యాంగంలోని ఆర్టికల్ 94C ప్రకారం ఈ నోటీసు ఇచ్చాం. దానిపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకేతో సహా పలు పార్టీలకు చెందిన 120 మంది ఎంపీలు సంతకాలు చేశారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రజాప్రయోజన అంశాలు లేవనెత్తకుండా స్పీకర్ పదేపదే అడ్డుకోవడం తీవ్రంగా బాధించింది. పలు సందర్భాల్లో విపక్ష నేతలు మాట్లాడటానికి అనుమతించడం లేదు. అది వారి ప్రాథమిక హక్కు. ఎనిమిది మంది విపక్ష ఎంపీలను ఏకపక్షంగా సస్పెండ్ చేశారు. వారి రాజ్యాంగపరమైన హక్కులను వినియోగించుకున్నందుకు శిక్షకు గురయ్యారు'' అని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్ వెల్లడించారు. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీ కి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో అవిశ్వాస తీర్మానం డిమాండ్‌ను విపక్షాలు తెర పైకి తెచ్చిన సంగతి తెలిసిందే.

### మేడారం సమ్మక్క–సారక్క

## కానుకల లెక్కింపు..

- 828 హుండీల్లో రూ.12.64 కోట్ల ఆదాయం
- నేడు నాణేల లెక్కింపు, ఈ-హుండీ లెక్కింపు



2

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

- పరీక్షకు హాజరైన 1,95,181మంది అభ్యర్థులు
- అర్హత సాధించిన 100,270 మంది అభ్యర్థులు



2



2

## కేసులకు భయపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఏపీతో నీటివాటాలపై కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు
- ఏపీకి 66 శాతం మాత్రమే వాటా ఉండగా, 80 శాతం వినియోగించుకుంది
- వెంటనే బోర్డు మీటింగ్ పెట్టి ఏపీ నీటి దోపిడీని ఆపాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు

### జంగమోనికుంటకు పునర్జన్మ..

## హైడ్రా మెగా ఆపరేషన్!

- కనుమరుగైన చెరువును వెలికితీసిన రంగనాథ్ టీమ్
- రూ.700 కోట్ల సర్కార్ భూమి రక్షితం
- 4 ఎకరాల చెరువును మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చిన కబ్జాదారులు
- శేరిలింగంపల్లి మదీనగూడ రోడ్డులో భూమాఫియా గుట్టురట్టు
- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ పనులు షురూ




**హైదరాబాద్, దీక్షప్రభ:** హైదరాబాద్ నగరంలోని భూమాఫియా గుండెల్లో హైడ్రా మరోసారి రైళ్లు పరిగెత్తించింది. కొండాపూర్ ప్రాంతంలో కబ్జాదారుల కోరల్లో చిక్కి అడ్రస్ లేకుండా పోయిన 'జంగమోనికుంట' చెరువును అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.700 కోట్ల విలువైన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించి, చెరువు ఉనికిని కాపాడారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుండి మదీనగూడ వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న జంగమోనికుంట (సర్వే నెంబర్ 134) పై కబ్జాదారులు కన్నేశారు. మిగతా2లో...



## ఏపీ అసెంబ్లీకి జగన్

- బడ్జెట్ పోరుకు వైసీపీ సిద్ధం!
- నేడే గవర్నర్ ప్రసంగం..
- 14న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న పయ్యావుల కేశవ్

2

## తెలంగాణకు ఇచ్చింది 51వేల కోట్లే..

- కేంద్ర ఆర్థిక విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం
- దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తుంది
- బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారు
- ఇది ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2

# తెలంగాణకు ఇచ్చింది 51 వేల కోట్లే..

**హైదరాబాద్, దీక్షప్రభ:** దేశానికి అధికంగా ఆదాయం సమకూర్చుతున్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర ఆర్థిక విధానాలతో అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు...రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధిపై గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, దక్షిణాది రాష్ట్రాలపై ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు దేశ వ్యాప్తంగా కేంద్రం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుంచే పైగా రూ.22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు.

**1,33,208 కోట్ల పన్నులు వసూలు**

కేంద్రం తిరిగి దక్షిణాది రాష్ట్రాలకు ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమే అన్నారు. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు.202425 లో తెలంగాణ రాష్ట్రం నుంచి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే కేంద్రం నుంచి రాష్ట్రానికి కేంద్రం పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ లో కేంద్ర మంత్రి సమాధానం చెప్పారన్నారు.

**రూ.8 వేల కోట్లు నష్టం..**

జీఎస్టీ సవరణలతో తెలంగాణ ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం అని మండిపడ్డారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని కేంద్రాన్ని కోరారు.

**ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు...**

తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీలు తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని కోరారు.

## ప్రభుత్వ పాలనలో అవినీతి పెరిగింది..

**హైదరాబాద్, దీక్షప్రభ:** స్వరాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాలనలో అవినీతి భారీగా పెరిగిపోయిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చైర్మన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి పద్మనాభ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తప్పు చేస్తే శిక్ష పడుతుందన్న భయం ప్రభుత్వ ఉద్యోగుల్లో ఏ కోశాన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు అవినీతి అధికారులపై ఏసీబీ, విజిలెన్స్ శాఖలు విచారణ జరిపి ప్రభుత్వానికి పంపిన నివేదికలపై ఇంతవరకు చర్యలు లేవని,. లంచం తీసుకుంటూ పట్టుబడిన లేక ఆశ్రిత పక్షపాతం, బంధు ప్రీతితో ప్రభుత్వానికి నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకున్న రిపోర్టులు సంవత్సరాల తరబడి ఎటువంటి చర్యలు లేక సచివాలయంలో పడి ఉన్నాయని ఆయన ఆరోపించారు. సచివాలయ ఉద్యోగస్తులు అవినీతి అధికారుల కొమ్ము కాస్తూ ఏసీబీ, విజిలెన్స్ రిపోర్టులను ఏదో ఓ వంకతో సాగదీసి చివరకు చిన్న పనిష్మెంట్ ఇచ్చి కేసు డ్రాప్ చేస్తున్నారని పద్మనాభరెడ్డి ఆరోపించారు. కాగా రాష్ట్ర సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న ఏసీబీ, విజిలెన్స్ కేసుల రెవెన్యూ శాఖలో ఎన్ని ఉన్నాయని సమాచార హక్కు చట్టం 2021 ద్వారా దరఖాస్తు చేస్తే సమాచారం ఇవ్వడానికి మొదట నిరాకరించారన్నారు. చివరగా అప్పీల్ చేయగా 27 జనవరి 2026న సమాచారం ఇచ్చారన్నారు. ఈ సమాచారం ప్రకారం రాష్ట్ర సచివాలయంలో ఏసీబీ, విజిలెన్స్ శాఖల రిపోర్టులపై తగిన చర్యలు తీసుకోవడం లేదని స్పష్టమవుతోందన్నారు. రెవెన్యూ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం వారి శాఖలోనే మొత్తం 323 ఏసీబీ కేసులు ఉంటే అందులో 5 మాత్రమే డిస్పోజ్ అయ్యాయని మిగిలిన 318 కేసులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయని తెలిపారన్నారు. ఈ 323 కేసులలో చాలావరకు 10 సంవత్సరాల క్రితం నమోదైన కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక విజిలెన్స్ కేసులు మొత్తం129 ఉంటే అందులో 8 కేసులు మాత్రమే డిస్పోజ్ అయి మిగతా 121 కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతిరోజు ఏదో ఓ చోట దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. అవినీతి అధికారుల ఇళ్లు సోదాలు చేసి పెద్ద ఎత్తున డబ్బు,ఆస్తులు పట్టుకుంటున్నారు. దీనిని ప్రసార మాధ్యమాల్లో హైలైట్ చేస్తున్నారు. దీంతో ప్రజలు ఏసీబీ పనిని ప్రశంసిస్తూ అవినీతి అధికారులకు శిక్ష పడుతోందని ఇక వారికి లంచాల బెడద తప్పుతుందని భావిస్తున్నారు. కానీ లంచాలు తగ్గకపోగా ఇంకా పెరుగుతున్నాయని పద్మానాభరెడ్డి స్పష్టం చేశారు. అవినీతి అధికారులు ఏసీబీకి ఒకటి కంటే ఎక్కువ సార్లు పట్టుబడుతున్నా వారు తమ అవినీతిని ఏమాత్రం మార్చుకోవడం లేదని ఆయన లేఖలో రాశారు. పాలనలో అవినీతి గురించి గతంలో ముఖ్యమంత్రికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సంబంధిత శాఖల కార్యదర్శులకు లేఖలు రాశామని అయితే వాటిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అందువల్ల ఏసీబీ, విజిలెన్స్ కేసులు తొందరగా పరిష్కారమయ్యేటట్లు, అవినీతి అధికారులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని పద్మనాభరెడ్డి ప్రభుత్వానికి, సీఎంకు సూచించారు.

## నేడు ఎన్నికల హాలీడే

**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నేడు రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు, ఉద్యోగి తమ బాధ్యతను నిర్వర్తించేలా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది

**ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట..**

ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులందరికీ రాష్ట్ర ఎన్నికల సంఘం 'స్పెషల్ క్యాజువల్ లీవ్' మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుగా ఈ వెసులుబాటు కల్పించారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా, స్థానిక సంస్థల సిబ్బందికి కూడా ఈ సెలవు వర్తిస్తుంది.

**పాఠశాలలు, కార్యాలయాలకు సెలవు..**

ఎన్నికల నిర్వహణ కోసం అనేక విద్యాసంస్థలను పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగిస్తుండటంతో, పోలింగ్ జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దీనితో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కూడా రేపు మూతపడనున్నాయి. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణ టెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 1,00,270 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఫలితాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచిన తెలంగాణ ఉన్నత విద్యామండలి. టెట్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 2,37,754 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 1,95,181 (82.09 శాతం) మంది హాజరయ్యారు. జనవరి 3 నుంచి 20 వరకు పరీక్షలు జరగగా.. ఇటీవల ప్రైమరీ కీ విడుదల చేశారు. ఫిబ్రవరి 1 వరకు అభ్యర్థుల నుంచి ఉన్నత విద్యామండలి అభ్యంతరాలు స్వీకరించింది. ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు ఫలితాలు విడుదలవుతాయని ముందుగానే ప్రకటించింది.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల హడావిడి ఉన్నప్పటికీ, ముందుగా నిర్ణయించిన ప్రకారమే ఫలితాలు వెల్లడించడం విశేషం. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి. అర్హత సాధించిన వారికి ఇచ్చే టెట్ సర్టిఫికెట్ జీవితకాలం చెల్లుబాటు అవుతుంది. డీఎస్సీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ అర్హత తప్పనిసరి కాబట్టి, అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఫలితాల విడుదలపై నెలకొన్న గందరగోళానికి దీంతో తెరపడింది. ఈ ఏడాది జనవరి 3 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 2,37,754 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,95,181 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరు శాతం 82.09గా నమోదైంది. దాదాపు 42 వేల మంది అభ్యర్థులు పరీక్షకు దూరంగా ఉన్నారు. విచిత్రమేమిటంటే, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు ఈసారి అత్యధిక సంఖ్యలో పరీక్ష రాశారు. వారి హాజరు శాతం 90కి పైగా ఉండటం గమనార్హం. జనవరి 30న ప్రాథమిక 'కీ' విడుదల చేసి, ఫిబ్రవరి 1 వరకు అభ్యంతరాలు స్వీకరించారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు ఫైనల్ 'కీ' రూపొందించి, దాని ఆధారంగానే ఇప్పుడు ఫలితాలను ప్రకటించారు.



# పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,203 పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ భద్రత కల్పించామని, ఇందులో 1,302 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1,926 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రం వెలుపల కూడా నిఘా కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం సుమారు 3 వేల మంది అదనపు బలగాలను రంగంలోకి దించామని, ఇందులో టీజీఎస్పీతో పాటు అటవీ, ఎక్సైజ్, సీఐడీ, లీగల్ మెట్రాలజీ విభాగాల సిబ్బంది కూడా ఉన్నారని వివరించారు.



**మొత్తం ఎన్ని కోట్లు పట్టుపడిందంటే..?**

సోమవారం సాయంత్రం 5 గంటల నుంచే ప్రచార పర్వం ముగియడంతో సైలెంట్ పీరియడ్ అమల్లోకి వచ్చిందని, ప్రస్తుతం విజిబుల్ పోలీసింగ్‌ను పెంచి గస్తీని ముమ్మరం చేసినట్లు డిజిపి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన గత నెల 27 నుంచి ఇప్పటి వరకు పోలీసులు రికార్డు స్థాయిలో తనిఖీలు చేపట్టి మొత్తం రూ. 3.09 కోట్ల విలువైన నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డిజిపి వెల్లడించారు. ఇందులో రూ. 1.29 కోట్ల నగదు, రూ. 1.21 కోట్ల విలువైన మద్యం, రూ. 15.7 లక్షల విలువైన మాదకద్రవ్యాలు, రూ. 28.69 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్ పోస్టులను, జిల్లాల సరిహద్దుల్లో 55 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతున్నామన్నారు.

**ప్రత్యేక తనిఖీలు**

మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ప్రత్యేక తనిఖీలు సాగుతున్నాయని, ఇందుకోసం 181 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 167 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ పనిచేస్తున్నాయని డీజీపీ పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా రాష్ట్రవ్యాప్తంగా 1,183 లైసెన్స్డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 4,318 మందిని బైండోవర్ చేసినట్లు వివరించారు. వివిధ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 398 నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేశామని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటివరకు 142 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణపై క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, భయం లేకుండా తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని డీజీపీ సూచించారు.

## ఏఐ కంటెంట్‌కు ఇక 'లేబుల్' కంచె

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దానివల్ల పెరుగుతున్న తప్పుడు సమాచారం పై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఏఐ ద్వారా సృష్టించే ప్రతి ఫోటో, వీడియో లేదా ఆడియో కంటెంట్‌కు 'లేబులింగ్' తప్పనిసరి చేస్తూ మంగళవారం కేంద్ర సమాచార సాంకేతిక శాఖ కీలక నోటిఫికేషన్ జారీ చేసింది. కృత్రిమ మేధతో సృష్టించిన కంటెంట్‌ను సామాన్యులు సులువుగా గుర్తించేలా ఈ నిబంధనలను రూపొందించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఏఐ ద్వారా తయారైన కంటెంట్ విపరీతంగా పెరిగిపోతోంది. వీటిలో ఏది నిజం, ఏది ఏఐ సృష్టించినదో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే, ఏఐ కంటెంట్‌ను అప్‌లోడ్ చేసే సమయంలోనే అది కృత్రిమ మేధతో తయారైనట్లు స్పష్టమైన లేబుల్ లేదా వాటర్‌మార్క్ ఉండాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన గుర్తింపు టూల్స్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

**క్రియేటర్లకు లైసెన్సింగ్ ఉండాల్సిందే!**

ఏఐ కంటెంట్ సృష్టికర్తలకు కచ్చితంగా లైసెన్సింగ్ విధానం ఉండాలని కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే సిఫారసు చేసింది. బాధ్యతారాహిత్యంగా డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించే వారిని కట్టడి చేసేందుకు ఈ లైసెన్సింగ్ ప్రక్రియ దోహదపడుతుందని కమిటీ అభిప్రాయపడింది. ఈ సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం, తాజా నోటిఫికేషన్ ద్వారా మొదటి అడుగు వేసింది.

**ఫేక్ న్యూస్‌పై యుద్ధం**

ముఖ్యంగా ఎన్నికల సమయంలో మరియు ప్రముఖుల ప్రతిష్టను దెబ్బతీసేలా ఏఐ టూల్స్ వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించని సోషల్ మీడియా సంస్థలు, కంటెంట్ క్రియేటర్లపై ఐటీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ కొత్త మార్గదర్శకాలు ఇంటర్నెట్ భద్రతను మెరుగుపరచడమే కాకుండా, డిజిటల్ ప్రపంచంలో పారదర్శకతను పెంచుతాయని నిపుణులు భావిస్తున్నారు.

# ఏపీ అసెంబ్లీకి జగన్..

**ఏపీ బ్యూరో, దీక్షప్రభ:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి రాజధాని వేదికగా వేడెక్కనున్నాయి. బుధవారం నుండి ప్రారంభం కానున్న ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరవుతారని ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. రేపటి నుంచి జరిగే సభకు జగన్ వస్తారని, అలాగే ఎల్లుండి వైసీపీ శాసనసభా పక్ష సమావేశం నర్వహిస్తామని వెల్లడించారు. సభలో ప్రజా సమస్యలపై ఎలా నిలదీయాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

**నేడే గవర్నర్ ప్రసంగం.. రంగం సిద్ధం**

బుధవారం ఉదయం 10 గంటలకు బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే 11:30 గంటలకు స్పీకర్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వైఎస్ జగన్‌కు ఇప్పటికే ఆహ్వానం అందింది. ఈ సమావేశంలోనే సభ ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏ ఏ అంశాలపై చర్చించాలి అనే దానిపై స్పష్టత రానుంది. సుమారు 20 పని దినాల పాటు సభను నడపాలని ప్రభుత్వం యోచిస్తోంది.



**14న రాష్ట్ర బడ్జెట్.. అమరావతిపై ఫోకస్**

ఈ బడ్జెట్ సమావేశాల్లో అత్యంత కీలకమైన ఘట్టం ఈనెల 14న జరగనుంది. 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సభకు సమర్పించనున్నారు. ఈసారి బడ్జెట్‌లో అమరావతి రాజధాని నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా వైసీపీకి ప్రతిపక్ష హోదా కల్పించే అంశంపై అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ సభకు హాజరవుతుండటం, బొత్స సత్యనారాయణ ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ వ్యూహాలు రచిస్తోంది.

## కేసులకు భయపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, దీక్షప్రభ:** కేసులకు భయపడి సీఎం రేవంత్ రెడ్డి ఏపీతో నీటివాటాలపై కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇష్టారాజ్యంగా నీళ్లు తరలించుకుపోతున్నవేళ తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, సీఎం ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చుని చోద్యం చేస్తున్నారని విమర్శించారు. కేసులకు భయపడి నీటివాటాలపై కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ 664 టీఎంసీల కృష్ణా జలాలను (సుమారు 80 శాతం) తరలించుకుపోయిందని తెలంగాణ ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కి రాసిన లేఖలో స్పష్టంగా ఉందని హరీష్ రావు తెలిపారు. తాత్కాలిక ఒప్పందం (66:34) ప్రకారం ఏపీకి 66 శాతం మాత్రమే వాటా ఉండగా, అది దాటి 80 శాతం వినియోగించుకుందని ఆరోపించారు. జనవరి 28, 2026 నాటికి ఏపీ వాటా దాటేసిందని, వెంటనే బోర్డు మీటింగ్ పెట్టి ఏపీ నీటి దోపిడీని ఆపాలని లేఖలో డిమాండ్ చేశారని చెప్పారు. అయితే కేఆర్ఎంబీ ఏపీకి రాసిన లేఖలో కేవలం 555 టీఎంసీలు మాత్రమే వినియోగించినట్లు పేర్కొంది. దీంతో సుమారు 100 టీఎంసీల తేడా వచ్చిందని, ఇది ఏపీ దోపిడిని కప్పిపుచ్చే ప్రయత్నమని విమర్శించారు. ఈఎన్‌సీ జనవరి 31న రిటైర్ అయిన తర్వాత వారం రోజుల పాటు పోస్టు ఖాళీగా ఉంచారని, ఇది రాష్ట్ర ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఆసక్తి లేకపోవడానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ వాటా కేవలం 20 శాతం (సుమారు 174 టీఎంసీలు) మాత్రమే వినియోగించుకుందని, ఇప్పటికీ ఏపీ రోజుకు 1.5 టీఎంసీలు తీసుకుపోతోందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీళ్లు తరలిస్తుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుని ఉందని ధ్వజమెత్తారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ పంటలు, హైదరాబాద్ కు తాగునీరు, పారిశ్రామిక అవసరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, నీటి మంత్రి "గడ్డి పీకుతున్నారా?" హరీశ్ అని ప్రశ్నించారు. ఈ ఏడాది తెలంగాణలో చరిత్రలో అతి తక్కువ కృష్ణా జలాలు వినియోగించారని, రెండు సంవత్సరాలుగా ఇది కొనసాగుతోందన్నారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. "సర్కారు నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?" అని ప్రశ్నించిన హరీష్‌రావు, రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి హక్కులను కాలరాస్తున్నారని, పాలన మీద పట్టు లేదని తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, తెలంగాణ బీజేపీ నాయకులు కూడా మౌనంగా ఉన్నారని, కాంగ్రెస్‌బీజేపీ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ వివాదం తెలంగాణ రైతుల భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## జంగమోనికుంటకు పునర్జన్మ.. హైడ్రా 'మెగా' ఆపరేషన్!

(మొదటి పేజీ తరువాయి)

రాత్రికి రాత్రే భారీగా మట్టిని తరలించి చెరువును పూడ్చివేశారు. ఏకంగా ఆ ప్రాంతాన్ని చదును చేసి ప్లాట్లుగా విభజించి, అమాయక ప్రజలకు అమ్మేందుకు స్కెచ్ వేశారు. ఈ అక్రమాలపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, మీడియా కథనాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే స్పందించారు.

**జాయింట్ ఆపరేషన్.. రంగంలోకి రెవెన్యూ!**

రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా బృందం జంగమోనికుంట వద్ద జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూసి అధికారులు విస్తుపోయారు. రికార్డుల్లో చెరువుగా ఉన్న ప్రాంతం మట్టి దిబ్బలతో నిండి ఉండటాన్ని గుర్తించారు. తక్షణమే ఆక్రమణలను అరికట్టేందుకు పోలీసుల సహకారంతో చెరువు సరిహద్దులను గుర్తించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన అక్రమార్కులపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చెరువు శిఖం భూమిని ఆక్రమిస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. మాయమైపోతున్న జలవనరులను రక్షించడంలో హైడ్రా చూపిస్తున్న తెగువపై నగరవాసుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రూ.700 కోట్ల ఆస్తిని కాపాడటమే కాకుండా, పర్యావరణానికి మేలు చేసేలా చెరువును పునరుద్ధరించడం అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు.

## మేడారం సమ్మక్క–సారక్క కానుకల లెక్కింపు..

**వరంగల్, దీక్షప్రభ:** మేడారం సమ్మక్క-సారక్క జాతర-2026 సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు ప్రక్రియ హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో పారదర్శకంగా కొనసాగుతోంది. దేవాదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యుల పర్యవేక్షణలో గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ లెక్కింపులో ఇప్పటివరకు మొత్తం రూ.12.64 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. జాతర కోసం ఏర్పాటు చేసిన మొత్తం 828 హుండీలను ఇప్పటికే తెరిచి లెక్కించినట్లు సమాచారం.లెక్కింపు వివరాలను పరిశీలిస్తే, ఫిబ్రవరి 5 నుంచి 10వ తేదీ వరకు వివిధ దశల్లో ఆదాయం నమోదైంది. అత్యధికంగా ఫిబ్రవరి 6వ తేదీన రూ.3.54 కోట్లు రాగా, చివరి రోజైన ఫిబ్రవరి 10న 40 హుండీల ద్వారా రూ.80.81 లక్షల ఆదాయం వచ్చింది. ఫిబ్రవరి 10న లెక్కించిన ఈ నగదును పర్యవేక్షణాధికారుల సమక్షంలో నేరుగా బ్యాంకు అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. 828 హుండీలలో 780 ఇనుప హుండీలు, 45 వస్త్ర హుండీలు, 3 బియ్యం హుండీలు ఉన్నాయని వారు వివరించారు. నగదుతో పాటు భక్తులు సమర్పించిన బంగారం, వెండి కానుకలను ప్రస్తుతం ఇనుప హుండీలలో భద్రపరిచారు. వీటి విలువను నిర్ధారించే అప్రైజ్‌మెంట్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, నాణేల లెక్కింపు, ఈహుండీ లెక్కింపు ప్రక్రియలు ప్రారంభం కావాల్సి ఉందని అధికారులు స్పష్టం చేశారు. విదేశీ కరెన్సీ రూపంలో కూడా కొంత ఆదాయం సమకూరినట్లు లెక్కింపు నివేదికలు తెలియజేస్తున్నాయి. ఈ లెక్కింపు ప్రక్రియ అంతా నిబంధనల మేరకు ప్రశాంతంగా పూర్తి చేస్తామని దేవాదాయ శాఖ భరోసా ఇచ్చింది.



## మున్సిపాలిటీ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 26 వార్డులకు 60 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశారు. అయితే ఇస్నాపూర్ లో మొత్తం 35,911 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో 18 వార్డులకు గాను 19 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 13,085 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదుగురు సిబ్బందిని నియమించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు, పోలింగ్ సామాగ్రి ని ఎన్నికల సిబ్బందికి అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు

**సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి**



పటాన్ చెరు,దీక్ష ప్రభ: ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఇస్నాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొత్తం 314 మంది సిబ్బంది, ఇద్దరు డీసీపీలు, ఇద్దరు ఏసీపీలు, 9 మంది సీఐలు, 24 మంది ఎస్ఐలు, సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్,రామచంద్రాపురం ఏసిపి శ్రీనివాస్ కుమార్,పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, డీఐ రాజు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్ డీపీ

**ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ**



డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్



డాక్టర్ శ్వేత ముఖర్జీ

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యలో మూల్యాంకనంపై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఈనెల 1314 తేదీలలో నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలితఆధారిత అంచనా పద్ధతులను రూపొందించడానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్పందిస్తూ, ఈ కార్యక్రమం విమర్శనాత్మక ఆలోచన, వాస్తవికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధానించబడిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణికమైన మూల్యాంకనాలపై ఆచరణాత్మక అంతర్ద ృష్టులను పొందుతారని పేర్కొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు దేవయ్య, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు,పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.





# బాన్సువాడ అభివృద్ధి ప్రదాత పోచారం

- **భగవంతుని ఆశీస్సులతో పోచారం నిండు నూరేళ్లు జీవించాలి**
- **మరోమారు ఎమ్మెల్యేగా గెలిచి బాన్సువాడ ప్రజలకు సేవ చేయాలి**
- **సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి,కొత్తపల్లి సర్పంచ్ గంగారాం**

**కోటగిరి,దీక్ష ప్రభ:** బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అని కొత్తపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ పుప్పల చిన్న గంగారాం అన్నారు. పోచారం పుట్టినరోజు సందర్భంగా కొత్తపల్లి గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పోచారం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు కేక్ తినిపించి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, సర్పంచ్ ఉప్పల చిన్న గంగారాం మాట్లాడుతూ.. 77 సంవత్సరాల వయసులో నిత్యం బాన్సువాడ నియోజకవర్గ ప్రజల కోసం కష్టపడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలిచిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కొత్తపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరోమారు ఎమ్మెల్యేగా గెలిచి బాన్సువాడ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోచారం శ్రీనివాసరెడ్డి వల్లే బాన్సువాడ నియోజకవర్గ రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిలో పేరు పొందిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీ స్వప్న, ఉప సర్పంచ్ కమిలి బాయి, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పోచారం అభిమానులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత

- **బల్దియా డివిజన్లను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దాం**
- **భారతీనగర్ డివిజన్ పరిధిలో రూ.1కోటి 65 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం**



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ భారతీనగర్, రామచంద్రాపురం, పటాన్ చెరు డివిజన్లను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి, మ్యాక్ సొసైటీ కాలనీలలో ఒక కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాళ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మ్యాక్ సొసైటీ కాలనీలో బీటీ రోడ్డు రెన్యూవల్ కు సంబంధించి నిధులు మంజూరయ్యాయని, డబుల్ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మ్యాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో సొంత నిధులతో బోరుతో పాటు బోరు వేయించడం జరిగిందని, త్వరలోనే మోటారు బిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, డీఈ వెంకటరమణ,సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్,పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టులు సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు భూమి పూజ

**భూమి పూజ చేసిన సర్పంచ్ గౌస్**



**కోటగిరి,దీక్ష ప్రభ:** యాద్గార్ పూర్ గ్రామ శివారులోని కొండలవాడి దారికి మూడు చోట్ల కల్వర్టులు, గ్రామంలో సిసి రోడ్లు, సిసి డ్రైన్ల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ గౌస్ మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో కొండలవాడి దారికి మూడు చోట్ల కల్వర్టుల నిర్మాణం, ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్ రూ. 10 లక్షల నిధుల తో గ్రామంలో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల కల్వర్టు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.తమ గ్రామానికి 20 లక్షల నిధులు వచ్చేందుకు కృషి చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పనులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ గౌస్,ఉప సర్పంచ్ టాక్లి పెద్ద లాలయ్య,పంచాయతీ కార్యదర్శి సునంద,ఫీల్డ్ అసిస్టెంట్ సరోజ,వార్డ్ మెంబర్ గడ్డం లాలయ్య, మాజీ సర్పంచ్ గడ్డం కృష్ణకుమార్,గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్, కరీం, సయ్యద్, సాదక్, హుస్సేన్,రాజయ్య, గంగారాం,మాజీ ఉపసర్పంచ్ హైమద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాద్గార్ పూర్ గ్రామంలో పోచారం పుట్టినరోజు వేడుకలు

**కోటగిరి,దీక్ష ప్రభ:** యాద్గర్పూర్ గ్రామంలో సర్పంచ్ గౌస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోచారం పుట్టినరోజు సందర్భంగా గ్రామ చావిడి వద్ద కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌస్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పోచారం వల్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని చెప్పారు. పోచారం కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఇంత వయసులోనూ ఓ యువకుడిలా 24 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక నాయకుడు పోచారమే అని చెప్పారు. ఆయన ఎమ్మెల్యేగా ఉండటం బాన్సువాడ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టాక్లి పెద్ద లాలయ్య, వార్డ్ మెంబర్ గడ్డం లాలయ్య,మాజీ సర్పంచ్ కృష్ణకుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఒడ్డయ్య,హైమద్, గడ్డం సాయిలు,పులకంటి మష్టయ్య,అంజ గౌడ్ అస్లాం, గ్రామస్తులు పాల్గొన్నారు.




## శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

- **మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన**
- **జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ఆదేశాలు**



**శ్రీశైలం/నంద్యాల,దీక్ష ప్రభ:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు,క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు.అలాగే గుడి వెలుపల ఉన్న క్యూలైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు.మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# కొల్లూర్ లో ఘనంగా గజానన్ మహారాజ్ మందిర వార్షికోత్సవం

**పోతంగల్,దీక్ష ప్రభ:** పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో గజానన్ మహారాజ్ మందిర 9వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారము ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అభిషేకం, అర్చన, హారతి, తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11 గంటల వరకు కీర్తన భజన కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమం అనంతరం సాయంత్రం నుండి వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన మండలి ఆధ్వర్యంలో గులాల్, కీర్తన, భజన, జాగరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు రామా గౌడ్ స్వామి, కొల్లూరు గ్రామ సర్పంచ్ లోని జగన్, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కోటగిరిలో పోచారం బర్త్ డే వేడుకలు



**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్, డిసిసి డెలిగేట్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోచారం బర్త్ డే సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు కేక్ తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాన్సువాడ అభివృద్ధికి కారణమైన పోచారం శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఎప్పటికీ ప్రజల ఆశీర్వాదం ఉంటుందని ప్రజా ఆశీర్వాదంతో పోచారం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, కొత్తపల్లి సర్పంచ్ గంగారం,ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు అఫ్జల్ హుస్సేన్, రాంపూర్ శంకర్, మోడ్ విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హైమద్, వార్డు మెంబర్ కన్నం శ్రీనివాస్, సామాజిక కర్త తోట శ్రీకాంత్, ఆర్టీసీ సాయిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే పీఏసీఎస్ లక్ష్యం

**సర్పంచ్ ను సత్కరించిన సీఈవో**



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా పిఏసిఎస్ కృషి చేస్తుందని సీఈవో తండా వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని వంతడుపుల జిపిలో నూతన సభ్యత్వ నమోదు చేపట్టిన సందర్భంగా పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ గా సేవలందించి, ఇటీవల నూతన సర్పంచ్ గా మాలోత్ బాలు నాయక్ గెలుపొందిన సందర్భంగా ఘనంగా సత్కరించి మాట్లాడారు. రైతుల సంక్షేమే ధ్యేయంగా బాలు నాయక్ కృషి చేస్తారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పిఏసిఎస్ ద్వారా క్రాప్ లోన్ తీసుకున్న సభ్యులు, పాత సభ్యత్వం కలిగి రైతులు నూతన ఎఫ్.పి.ఓ సొసైటీ కోసం రూ.2 వేలు కడితే క్యాపిటల్ షిప్ ద్వారా రూ.4 వేలు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. దీంతో రైతులు సబ్సిడీ యంత్రాలు, ప్రభుత్వం అందించే రుణాలు, రాయితులు, తదితర సబ్సిడీలను పొందవచ్చునని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది అశోక్, వార్డు సభ్యులు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువుల నీటి తొట్టిని శుభ్రం చేయించిన సర్పంచ్

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని పెద్ద నాగారం స్టేజ్ సమీపంలో ఉన్న గంగమ్మ గుడి వద్ద పశువుల నీటి తొట్టిని మంగళవారం పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేశారు. పశువుల నీటి తోటి శుభ్రత పట్ల గ్రామ సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ ప్రత్యేక దృష్టి పెట్టారు. పశువులు తాగే నీటితోటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. నీటితొట్టి శుభ్రత పట్ల పశువులదారులు హర్షం వ్యక్తం చేశారు.





# శివ స్వాముల సేవలో మున్సిపల్ చైర్మన్

- శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అన్నదానం
- పాండు స్వామి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన
- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డు జమ్మి చెట్టు దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. పాండు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి స్వయంగా భక్తులకు అన్నదానం చేసి, వారి సేవలో పాలుపంచుకున్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ..సుదూర ప్రాంతాల నుండి కాలినడకన తరలివచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని కొనియాడారు.భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాండు స్వామిని మరియు వారి బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు స్వామి బృందం



# పోతంగల్ మండల కేంద్రంలో పోచారం పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**పోతంగల్,దీక్ష ప్రభ:** పోతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోచారం పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, మాజీ ఎంపీపీ గంధపు పవన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పోచారంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాట్లాడుతూ... 77 సంవత్సరాల వయసులోనూ యువకుడిలా 24 గంటలు ప్రజల కోసం పని చేస్తూ బాన్సువాడ ప్రజలకు సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే నాయకులకు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. పోచారం వల్లే బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కేశ వీరేశం,అనంత విఠల్, సీనియర్ నాయకులు ఎజాస్ ఖాన్, మాజీ సర్పంచ్ వర్ణిశంకర్, సర్పంచులు షాజీ పటేల్, శ్రీనివాసరావు , యూత్ కాంగ్రెస్ నాయకులు గంధపు రాజు, సూధం ధనరాజ్, బజరంగ్ దత్తు, మన్ సూర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాంద్ పాషా, పోతంగల్ ఉప సర్పంచ్ నబి, నాయకులు కాషా గౌడ్, సంజీవ్ పటేల్, సాయినాథ్, మాజీ సర్పంచ్ గంట్ల విఠల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జుమ్మా ఖాన్,పులకంటి సాయిలు, శ్రీకాంత్, శివరాజ్ పటేల్,ఉత్తమ్,తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్,ఎం. నాగేశ్వరరావు
- చేయి చేయి కలుపుదాం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం




**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** కేంద్ర కార్మిక సంఘాలు అఖిలభారత రైతు కిసాన్ సంయుక్త మెర్చా ఆధ్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు. పిలుపునిచ్చారు.మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలోసిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలరద్దు వెనుక బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉందన్నారు.ఈ లేబర్ కోడుల వలన కార్మిక వర్గానికి ఎనిమిది గంటలు పని విధానం ఉద్యోగ భద్రత సంఘాలు పెట్టుకునే అధికారం సమ్మె హక్కు లాంటి అనేక హక్కులు కోల్పోయి యజమానులకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందన్నారు లేబర్ కోడుస్ రద్దు అయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అయిందని దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యలను నివారించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.భారతదేశ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతాంగ సమస్యల పరిష్కారం కావాలని రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంటులో చేయాలని స్వామినాథ కమిటీ సిఫారాసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని 2005లో మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 100 రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచి ప్రతి కుటుంబానికి 600 వేతనం చెల్లించాలని కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఈనెల 12న జరిగే సారత్రిక సమ్మె లో పెద్ద ఎత్తున ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.కర్ణ,శ్రీనివాసులు,రాము,రంగమ్మ, ఓబులేష్,లింగస్వామి,ఎస్ఎఫ్ఐ నాయకుడు హరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఎమ్మెల్యే పోచారం బర్త్ డే వేడుకలు



**కోటగిరి,దీక్ష ప్రభ:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు సొసైటీ వద్ద కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పోచారం పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు పలకలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే పోచారం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని రోజులు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు సాయిలు, అశోక్ రెడ్డి, పుప్పల సైదయ్య, ఉప సర్పంచ్ కమిలి బాయి,వార్డ్ మెంబర్లు సతీష్,పార్వతి,కొండారెడ్డి,నాయకులు లక్ష్మా రెడ్డి,రమణా రెడ్డి,రేణి సాయిలు,వీరేశం,గంగారాం,పోచయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- వీపనగండ్లలో గోకుల షెడ్డు ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధికోసం చేపట్టిన గోకులం షెడ్లతో నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఎమ్మెల్యే గిత్త మంగళవారం నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూర్ మండలం వీపనగండ్ల గ్రామంలో,శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని, రైతుల, పశువుల అభివృద్ధికోసం నూతనంగా నిర్మించిన 4 లక్షల రూపాయలు తో 2 మినీ గోకులం షెడ్లను కూటమి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను, పశుగ్రాసాన్ని కూడా అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మిడ్తూరు మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, గ్రామ నాయకులు మనోహర్ రెడ్డి, టీడీపీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడకదారి భక్తుల సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**శ్రీశైలం/నంద్యాల,దీక్ష ప్రభ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి,వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు,అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా,సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా,ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com